ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ 04.10.2024 సమయం: 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. తిరుమల ఆలయంలో ప్రసాదం లడ్డూల్లో కల్తీ నెయ్యి వాడకం గురించి వచ్చిన ఆరోపణలపై ప్రత్యేక దర్యాప్తు బృందం సిట్ చేత దర్యాప్తు జరిపించాలని సుప్రీంకోర్టు ఆదేశించింది.
2. భారత్ ప్రపంచ తయారీ కేంద్రంగా ఆవిర్భవించడానికి రక్షణ పరిశ్రమను ఎగుమతి ఆధారిత పరిశ్రమగా మార్చేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ తెలిపారు.
3. కేంద్ర ప్రభుత్వం ద్రవ్య క్రమశిక్షణ పాటించేందుకు కట్టుబడి ఉందని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ చెప్పారు.
4. ఛత్తీస్‌గఢ్‌లోని నారాయణపూర్ జిల్లాలో ఈరోజు భద్రతా బలగాల తో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఏడుగురు మావోయిస్టులు హతమయ్యారు.

**TIRUPATI HEARING:**

తిరుమల ఆలయంలో ప్రసాదం లడ్డూల్లో కల్తీ నెయ్యి వాడకం గురించి వచ్చిన ఆరోపణలపై ప్రత్యేక దర్యాప్తు బృందం సిట్ చేత దర్యాప్తు జరిపించాలని సుప్రీంకోర్టు ఈరోజు ఆదేశించింది. ఈ సిట్ బృందంలో ఇద్దరు సిబిఐ అధికారులు, ఇద్దరు ఆంధ్రప్రదేశ్ పోలీస్ అధికారులు , భారత ఆహార భద్రతా ప్రమాణాల ప్రాధికార సంస్థ సీనియర్ అధికారి ఒకరు సభ్యులుగా ఉంటారు . సిబిఐ డైరెక్టర్ పర్యవేక్షణలో ఈ దర్యాప్తు జరుగుతుంది . ఈ కేసుపై దాఖలైన వివిధ పిటిషన్లపై సుప్రీంకోర్టు ఈరోజు విచారణ జరుపుతూ ఈ వ్యవహారంపై వచ్చిన ఆరోపణలు, ప్రత్యారోపణలపై తమకు ప్రత్యేకంగా ఎటువంటి అభిప్రాయం లేదని స్పష్టం చేసింది. తిరుమల కోట్లాది మంది భక్తుల మనోభావాలను దృష్టిలో ఉంచుకుని తా ము ఈ ఉత్తర్వులు జారీ చేస్తున్నట్టు తెలియజేసింది. బిజెపి సీనియర్ నాయకుడు సుబ్రహ్మణ్యం స్వామి , రాజ్యసభ ఎంపీ , తిరుమల తిరుపతి దేవస్థానం మాజీ ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి , చరిత్రకారుడు విక్రమ్ సంపత్ , ఆధ్యాత్మిక ప్రవచనకర్త దుష్యంత్ శ్రీధర్ తో సహా అనేక మంది దాఖలు చేసిన వివిధ పిటిషన్లపై కోర్టు ఈరోజు విచారణ జరిపింది.

**NSD**

**MALDIVES PRESIDENT**

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆహ్వానం మేరకు మాల్దీవుల అధ్యక్షుడు డాక్టర్ మహమ్మద్ ముయిజ్జు అక్టోబర్ 6 నుండి 10వ తేదీ వరకు భారత్‌లో పర్యటి స్తారు. ఈ పర్యటనలో, డాక్టర్ ముయిజ్జు ద్వైపాక్షిక సంబంధాలను పెంపొందిచుకోవడానికి ద్రౌపది ముర్ము , ప్రధానమంత్రి నరేంద్రమోదీ , సీనియర్ అధికారులతో సమావేశాలు నిర్వహించనున్నారు. రెండు దేశాల మధ్య సహకారాన్ని బలోపేతం చేయడానికి నిబద్ధత తో ఉన్నట్లు , మాలేలోని అధ్యక్ష కార్యాలయం ఒక ప్రకటనలో స్పష్టం చేశారు. మాల్దీవుల వృద్ధికి భారతదేశంతో సంబంధాలు చాలా కీలకమని పేర్కొన్నారు. మాల్దీవుల అధ్యక్షుడు కూడా వాణిజ్య, వ్యాపార అవకాశాలు అంది పుచ్చుకునేందుకు ముంబై , బెంగళూరులను సందర్శిస్తారు. కాగా, ఈ ఏడాది ప్రారంభంలో , ముయిజ్జు ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రమాణ స్వీకారోత్సవానికి హాజరయ్యారు. COP28 శిఖరాగ్ర సమావేశంలో మోదీని కలుసుకున్నారు.

NSD

**EVE RAJNATH SIDM**

భారత్ ప్రపంచ తయారీ కేంద్రంగా ఆవిర్భవించడానికి రక్షణ పరిశ్రమను ఎగుమతి ఆధారిత పరిశ్రమగా మార్చేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఈరోజు తెలిపారు. కొత్త ఢిల్లీలో భారత రక్షణ సామాగ్రీ తయారీదారుల సొసైటి 7వ వార్షిక సర్వసభ్య సమావేశంలో రక్షణ మంత్రి ప్రసంగిస్తూ, 2023-24 సంవత్సరంలో దేశీయ రక్షణ ఉత్పత్తి, రికార్డు స్థాయిలో 1 లక్షా 27 వేల కోట్ల రూపాయలను అధిగమించిందని అన్నారు. భవష్యత్తులో రానున్న ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, సైబర్ డిఫెన్స్, అటానమస్ సిస్టమ్స్ వంటి అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞాన రంగాలలో పెట్టుబడులు పెంచాలని మంత్రి పిలుపునిచ్చారు.

NSD

**IRENA JOBS:**

మనదేశంలో పునర్వినియోగ ఇంధన రంగంలో మొత్తం ఉద్యోగాల సంఖ్య పదిలక్షలకు చేరుకుందని పునర్వినియోగ ఇంధన మంత్రిత్వ శాఖ తెలియచేసింది. ఈ రంగంలో ప్రపంచ వ్యాప్తంగా కోటి 62 లక్షల మంది పని చేస్తున్నారని భారత తరఫున చెప్పుకోదగ్గ కృషి జరుగుతోందని మంత్రిత్వ శాఖ పేర్కొంది . జలవిద్యుత్ అతిపెద్ద వాటా కలిగి ఉందని నాలుగు లక్షల 53 వేల ఉద్యోగాలు జలవి ద్యుత్ రంగాల్లో ఉన్నాయని ఇది ప్రపంచ వ్యాప్తంగా ఉద్యోగాల సంఖ్యలో 20 శాతంగా ఉందని అంతర్జాతీయ పునర్వినియోగ ఇంధన సంస్థ ఐరినా తన 2024 వార్షిక సమీక్ష నివేదికలో ఉటంకించిన గణంకాలను ప్రస్తావిస్తూ మంత్రిత్వ తెలియజేసింది.

NSD

**REV. SITHARAMAN-KAUTILYA:**

కేంద్ర ప్రభుత్వం ద్రవ్య క్రమశిక్షణ పాటించేందుకు కట్టుబడి ఉందని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ చెప్పారు. కొత్త ఢిల్లీలో ఈ ఉదయం కౌటిల్య ఆర్థిక సదస్సు 2024లో ఆర్థిక మంత్రి మాట్లాడుతూ... 20204 ఆర్థిక సంవత్సరంలో ద్రవ్యలోటు 5.6% ఉండగా 2025లో 4.9 శాతానికి తగ్గుతుందని అంచనా వేస్తున్నారని చెప్పారు. ద్రవ్య క్రమశిక్షణకు కట్టుబడి ఉండడం వల్ల సత్ఫలితాలు సాధించడమే కాకుండా అర్థ వ్యవస్థలో రుణాలు తీసుకోవడానికి ఖర్చు తగ్గుతుందని ఆర్థిక మంత్రి వివరించారు. అభివృద్ధి చెందిన భారత్ దిశగా సాగే పెరుగుదల ప్రయాణంలో అతిపెద్ద భాగస్వాములు గా ఉన్న పేదలు , మహిళలు, యువజనులు , రైతులు , ముఖ్యమైన లబ్ధిదారులని అన్నారు . 2047 నాటికి వికసిత భారత్ కేవలం భారతీయులకు సౌభాగ్యం తెచ్చి పెట్టడమే కాక చైతన్యవంతమైన ఆలోచనలు, సాంకేతిక పరిజ్ఞానాలు, సంస్కృతికి కేంద్రంగా మారి ప్రపంచానికి కూడా ప్రయోజనం కలిగిస్తుందని నిర్మల సీతారామన్ అన్నారు.

NSD

**HM-DRUGS**

మాదకద్రవ్యాల రహిత భారత్ ఆవిర్భావం కోసం మోదీ ప్రభుత్వం ఓ వైపు జీరో టాలరెన్స్ విధానాన్ని అవలంబిస్తుంటే, మరోవైపు ఉత్తరాది నుంచి పట్టుబడిన 5 వేల 6 వందల కోట్ల రూపాయల డ్రగ్స్‌లో కాంగ్రెస్ పార్టీకి చెందిన ప్రముఖ నేత కు ప్రమేయం ఉందని హోంమంత్రి అమిత్ షా ఆరోపించారు. మోదీ ప్రభుత్వం యువతను క్రీడలు , విద్య, ఆవిష్కరణల వైపు నడిపిస్తుండగా, కాంగ్రెస్ వంటి కొన్ని శక్తులు డ్రగ్స్ చీకటి ప్రపంచంలోకి యువతను తీసుకెళ్లాలని భావిస్తోందని సామాజిక మాధ్యమ వేదికగా అమిత్ షా ఆరోపించారు. కాంగ్రెస్ హయాంలో డ్రగ్స్ వల్ల పంజాబ్, హర్యానా, ఉత్తర భారతదేశం యావత్ యువత పడుతున్న దుస్థితిని చూసిందని అన్నారు. డ్రగ్స్ డీలర్ల వెనుక ఉన్న రాజకీయ నేపథ్యాలను లెక్క చేయకుండా మొత్తం డ్రగ్ నెట్‌వర్క్ ను నాశనం చే సి భారతదేశాన్ని డ్రగ్స్ రహిత దేశంగా మార్చాలని ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని హోంమంత్రి స్పష్టం చేశారు.

NSD

**MEA - JAISHANKAR SCO**:

ఈనెల 15, 16వ తేదీలలో ఇస్లామాబాద్‌లో జరగనున్న SCO శిఖరాగ్ర సదస్సులో భారత ప్రతినిధి బృందానికి విదేశాంగ మంత్రి డాక్టర్ S జైశంకర్ నాయకత్వం వహిస్తారు. ఈ మధ్యాహ్నం ఢిల్లీలో జరిగిన మీడియా సమావేశంలో మంత్రిత్వ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ ఈ విషయాన్ని వెల్లడించారు. జకీర్ నాయక్

పాకిస్థాన్ పర్యటనపై జైస్వాల్ మాట్లాడుతూ , భారత న్యాయస్థానం లో నేరస్తుడిగా ఉండి దేశం నుండి పారిపోయిన వ్యక్తిని ఆ దేశం అనుమతించడం పట్ల భారతదేశం ఆశ్చర్యపోలేదని అన్నారు.

NSD

**REV. INDIAN AIR FORCE**

భారత వైమానిక దళం 92వ వ్యవస్థాపక దినోత్సవం ఈ నెల 6, 8వ తేదీల్లో చెన్నైలో జరుగుతుంది. ఈరోజు కొత్త ఢిల్లీలో గ్రూప్ కెప్టెన్ సుపన్‌దీప్ సింగ్ మీడియాతో మాట్లాడుతూ... ఈ సందర్భంగా మెరీనా బీచ్‌లో ఒక గంట 53 నిమిషాల పాటు అద్భుతమైన గగనతల విన్యాసాలతో ఎయిర్ షో జరుగుతుందని చెప్పారు. రైజింగ్ డే జ్ఞాపకార్థం ప్రధాన కార్యక్రమం కింద అక్టోబర్ 8వ తేదీన తాంబరంలోని ఎయిర్ ఫోర్స్ స్టేషన్‌లో క్లుప్తంగా ఫ్లైపాస్ట్, కవాతు లు జరుగుతాయన్నారు.

NSD

**CHHATTISGARH – MAOISTS**:

ఛత్తీస్‌గఢ్‌లోని నారాయణపూర్ జిల్లాలో ఈరోజు భద్రతా బలగాల తో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఏడుగురు మావోయిస్టులు హతమయ్యారు. జిల్లాలోని అబుజ్మద్ ప్రాంతంలో ఈ మధ్యాహ్నం జిల్లా పోలీసుల సంయుక్త బృందం ఆ ప్రాంతంలో మావోయిస్టు ల కోసం సోదాలు నిర్వహిస్తుండగా ఎదురుకాల్పులు జరిగాయి. సంఘటనాస్థలం నుంచి హతమైన మావోయిస్టుల మృతదేహాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. AK-47, సెల్ఫ్-లోడింగ్ రైఫిల్‌తో పాటు ఇతర ఆయుధాలను కూడా స్వాధీనం చేసుకున్నారు. ఆ ప్రాంతంలో ఇంకా గాలింపు చర్య కొనసాగుతోంది.

NSD

**VHP:**

తిరుమల లడ్డు కల్తీ వ్యవహారంపై స్వతంత్ర దర్యాప్తుకు ఆదేశిస్తూ సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాల పట్ల విశ్వహిందూ పరిషత్ హర్షం ప్రకటించింది . VHP జాతీయ ప్రతినిధి డాక్టర్ రావినూతల శశిధర్ ఒక ప్రకటన చేస్తూ ఈ వివాదం వెలుగులోకి వచ్చిన నాటి నుంచి విశ్వహిందూ పరిషత్ స్వతంత్ర దర్యాప్తు జరిపించాలని కోరుతోందని గుర్తు చేశారు.

NSD

**<u>HC-HYDRA:</u>**

తెలంగాణలో ముఖ్యమంగా హైదరాబాద్ లో దసరా పండుగ సమయంలో హైడ్రా కూల్చివేత కార్యకలాపాలను నిలుపు చేసేందుకు హైకోర్టు ఈరోజు నిరాకరించింది . అయితే హైదరాబాద్లో ఇళ్ల యజమానులకు చట్టపరంగా నోటీసులు ఇవ్వకుండా ఎందుకు కూల్చివేతలు కొనసాగిస్తున్నారని ప్రశ్నించింది.

PN

**CHHATTISGARH – MAOISTS**: Seven Maoists have been killed in an encounter with security forces in Narayanpur district of Chhattisgarh today. The encounter took place in Abujhmad area of Narayanpur district this afternoon. The exchange of fire took place when a joint team of Narayanpur and Dantewada district police was conducting a search operation in the area after receiving information about the presence of Maoists in the area. Police personnel have recovered the bodies of the killed Maoists from the spot. Apart from this, AK-47 and self-loading rifle along with many other weapons have also been recovered from the spot. Search operation is still going on in the area.

**MEA - JAISHANKAR SCO**: External Affairs Minister Dr S Jaishankar will lead the Indian delegation to Islamabad for the SCO Summit to be held in 15th and 16th October. Ministry spokesperson Randhir Jaiswal confirmed this at a media briefing in Delhi this afternoon. On Zakir Naik's visit to Pakistan, Mr Jaiswal said India is not surprised that a fugitive from Indian justice has received

**REV. INDIAN AIR FORCE**

Indian Air Force will celebrate its 92nd Raising Day on 6th and 8th of October this month in Chennai. Addressing the media in New Delhi today, Group Captain Supandeep Singh said a splendid air show will be held at Marina Beach for One hour 53 minutes. The main function to commemorate the raising day will be organised on 8th of October, featuring a brief flypast and parade at Air Force Station in Tambaram. He also mentioned that this time the air force is aiming to break the record of Limca Book of records in terms of visitor numbers. He added that 10-12 lakh visitors are expected to witness this air show. Meanwhile, Chief of the Air Staff Air Marshal Amar Preet Singh said the Air Force is focusing on indigenisation to well maintain its equipment and supply chain. He added that Air Force targets to have entire inventory to be developed and produced in India by 2047 to have system in place for their maintenance.

**HM-DRUGS**

Home Minister Amit Shah today said that on one hand the Modi government is adopting a zero-tolerance policy for a drug-free India and on the other hand the involvement of a prominent Congress leader in the five thousand 600 crore rupees drug consignment seized from north India is extremely dangerous and shameful. In a social media post, Mr Shah said, while the Modi government is taking the youth towards sports,

education and innovation, the Congress wants to take them into the dark world of drugs. He said, everyone has seen the plight of the youth of Punjab, Haryana and the entire north India due to drugs during the Congress rule. The Home Minister said, the government is determined to make India a drug-free country' by destroying the entire drug network, without looking at the political position or stature of the drug dealers.

**PKM :: MADHVI EP-II 04.10.2024**
**MALDIVES PRESIDENT**

Maldives President Dr. Mohamed Muizzu will visit India from 6th to 10th October following an invitation from President Droupadi Murmu. During the visit, Dr. Muizzu is scheduled to hold meetings with President Droupadi Murmu, Prime Minister Narendra Modi, and other senior officials to enhance bilateral ties. In a statement, the President's office in Male emphasized commitment towards strengthening cooperation between the two nations and acknowledged that relations with India are crucial to the Maldives' growth. The Maldivian President will also visit Mumbai and Bengaluru for business engagements. Earlier this year, Muizzu attended Prime Minister Modi's swearing-in ceremony and met him during the COP28 summit. The Ministry of External Affairs stated that the visit underscores India's commitment to its relationship with the Maldives, especially after recent strains. India continues to play a significant role in providing development assistance, benefiting the lives of many in the archipelago nation. On a regional level, India has constantly played the role as an important partner in the neighbourhood as a first responder and net security provider.

**DR. AHMED MUYEEN FAROOQI/COLOMBO/MAIL/1814 HRS**
**PKM EP-I 04.10.2024**

**EVE RAJNATH SIDM**

Defence Minister Rajnath Singh today said that Government is committed to make defence industry export-oriented with India as a global manufacturing hub. Addressing the 7th Annual General Meeting of Society of Indian Defence Manufacturers (SIDM) in New Delhi, Defence Minister said that the domestic defence production has crossed the record figure of 1 Lakh 27 thousand crore Rupees in the year 2023-24. The Minister called for increased investment in cutting-edge tech, such as Artificial Intelligence, cyber defence and autonomous systems to be future ready. He also highlighted the steps taken to attain Aatmanirbharta in the sector, including creation of defence industrial corridors in Uttar Pradesh and Tamil Nadu, and issuance of positive indigenisation lists. Besides, the Minister also cited corporatisation of Ordnance Factory Board, handholding of private industries by DRDO, and unveiling of Defence Acquisition Procedure 2020 as initiatives taken by his Ministry.

**<><>Sumit/1806 hrs**